ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబరు 18 : ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ విజయేంద్రరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 180 అర్జీలు వచ్చాయి. ప్రజల అర్జీలను తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియ, న్యాయ అధికారి చంద్రావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేంద్రరెడ్డి

ఫిర్యాదుల పరిష్కారానికి కృషి : ఎంపీపీ

ఘట్‌కేసర్ రూరల్ : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేలా కృషి చేస్తానని ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ గ్రామాల నుంచి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ప్రజలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు రెవెన్యూ సమస్యలను అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీపీ తెలిపారు. గృహనిర్మాణ అనుమతుల నిధులు పంచాయతీల్లో వినియోగించుకునేందుకు విడుదల చేయాలని అవుషాపూర్ సర్పంచ్ కావేరీమహేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.

ప్రజావాణికి ఆరు అర్జీలు

మేడ్చల్ : ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి అధ్యక్షతన సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. మొత్తం ఆరు అర్జీలు వచ్చాయి. ఎంపీడీవో పద్మావతి, ఏవో అర్చన తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

జవహర్‌నగర్ : సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రామలింగం తెలిపారు. సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన నాలుగు ఫిర్యాదులకు వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. డీఈఈ మాధవచారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శనలో సెరినిటీ విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబరు 18 : మయూరి ఆర్ట్స్ ఫిలిమ్స్, నృత్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన పోటీల్లో నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినిటీ మోడల్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థినులు సాయిఅనుభవి, జాహ్నవి, శ్రీవైభవి, నృత్య ప్రదర్శనలో పాల్గొని, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లాంటి 10 రకాల ప్రపంచ రికార్డు పుస్తకాల్లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. విద్యార్థులను సోమవారం పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత, కరస్పాండెంట్ నోముల జంగారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్థిక సాయం

కీసర, డిసెంబర్ 18; కీసరలో ఎవరు మృతిచెందినా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తానని మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా తెలిపారు. కీసర మండల కేంద్రానికి చెందిన పర్వత మైసమ్మ మృతిచెందింది. సోమవారం రమేశ్‌గుప్తా మైసమ్మ కుటుంబీకులను పరమార్శించి అంతక్రియలకు ఆయన రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు.

చైతన్యనగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 18 : చైతన్యనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలం లోని కొర్రెముల పంచాయతీ చైతన్యనగర్ కాలనీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు.

PUBLIC NOTICE

Date: 18-12-2023

The General Public are hereby informed that my client **Mr.NAGI REDDY VANGETI, S/o. V. KRISHNA REDDY, AGE: 41 Years, 1-25, Opp. Hanuman Temple, Keesara, Godmakunta, R.R. Dist-501301** has entered into agreement of sale with **PATHEPU RANJITH KUMAR**, residing Yamnampet village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist, Telangana State to purchase of **Plot No.438, in Sy.Nos. 127 to 132, admeasuring 400 Sq. Yards, Situated at Yamnampet Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist, Telangana State**, for valid sale consideration and my client has paid a substantial advance towards the sale consideration to the Vendors.

With reference to the above property, if any person/s having any right/s, claim/s or objection/s on the above said property transaction may approach the undersigned within 7 days with relevant documents from the date of publication of this notice, if any objection/s received thereafter shall not bind on my client.

Sd/- SASHIKANTH KONDISETTY
B.A., LLB
Advocate
Shop No.6 & 7 Mamatha Estates,
Allwyn Colony x Road Miyapur Court,
R.R. Dist. Hyderabad-500049.
TELANGANA STATE.
Mobile:9985161616

ఆదాయం పెంచేందుకు దుకాణాల వేలం

● పోచారం మున్సిపాలిటీ సమావేశంలో పాలకవర్గం నిర్ణయం

ఘట్‌కేసర్, డిసెంబర్ 18 : పోచారం మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు, మినీ ఫంక్షన్ హాల్ వేలం నిర్వహించాలని పోచారం మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయించింది. సోమవారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహ కల్పలో నిర్మించిన 9 మడిగెలను, లక్ష్మీనర్సింహా కాలనీలో ఏర్పాటు చేసిన మినీ ఫంక్షన్ హాల్‌కు వేలం నిర్వహించి మున్సిపాలిటీ రాబడిని పెంచుకోవాలని నిర్ణయించారు. యంనంపేట్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 23న ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మున్సిపాలిటీ అవసరాల కోసం కొత్త ట్రాక్టర్, స్వచ్ఛ ఆటోల కొనుగోలుపై చర్చించారు. సమావేశంలో కమిషనర్ వేమనరెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బి.కొండల్‌రెడ్డి

శామీర్‌పేటలో ఇంటింటికీ సీఎన్‌జీ గ్యాస్ ప్రారంభం

శామీర్‌పేట, డిసెంబర్ 18 : ప్రజా సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమని శామీర్‌పేట సర్పంచ్ విలసాగరం బాలమణి అన్నారు. శామీర్‌పేటలో ఇంటింటికి ఏర్పాటు చేసిన సీఎన్‌జీ గ్యాస్‌ను సోమవారం సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. శామీర్‌పేటలో సీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్స్‌ను ఇంటింటికీ ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయి అప్రూవల్ తర్వాత గ్యాస్ సరఫరాను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు సీఎన్‌జీ గ్యాస్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేశ్‌యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో సీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ బాలమణి

కొల్తూర్‌లో చోరీ

● 9 తులాల బంగారం, కిలో వెండి, రూ. లక్షా 75 వేల నగదు అపహరణ

శామీర్‌పేట, డిసెంబర్ 18 : జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఓ ఇంట్లో చొరబడిన దుండగులు బంగారం, వెండి, నగదు అపహరించుకుపోయారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన కలమ్మ-జహంగీర్‌బాబు ఆదివారం తమ ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. అదేరోజు రాత్రి ఇంటికి వచ్చి చూడగా తాళం విరిగి ఉండటంతో అనుమానంతో వెళ్లి చేశారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంట్లోని 9 తులాల బంగారం, కిలో వెండి, రూ. 1.75 లక్షల నగదు అపహరించుకుపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. క్లూస్ టీం సాయంతో పోలీసులు ఆధారాలు సేకరించి సీసీ కెమెరాలను పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

● అండర్ వాటర్ ఫిష్ అక్వేరియం చూసేందుకు తరలివస్తున్న ప్రజలు

పీర్జాదిగూడ, డిసెంబర్ 18: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఉప్పల్ ఆర్టీసీ డిపో సమీపంలోని మైదానంలో కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసిన జీవన్ సాగర్ ఎగ్జిబిషన్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంటున్నది. వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన వివిధ రకాల షాపులతో ఎగ్జిబిషన్ సందడిగా మారింది. వినియోగదారులకు అందుబాటు ధరలకే అన్ని రకాల వస్తువులను విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు నారాయణ తెలిపారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు వివిధ రకాలైన ఆట వస్తువులను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా జెయింట్‌వీల్, అండర్ వాటర్ ఫిష్ ఎక్వేరియం ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సాయంత్రం 3 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొసాగుతుందని, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఎగ్జిబిషన్‌లో ఆకుట్టుకుంటున్న అండర్ వాటర్ ఫిష్ ఎక్వేరియం

మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా

నేడు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మేడ్చల్, డిసెంబర్18(నమస్తే తెలంగాణ): మేడ్చల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఉదయం 9:30 శామీర్‌పేట్ ఎంపీడీఓ కార్యాలయంలో, 10 గంటలకు కీసర ఎంపీడీఓ కార్యాలయం, 10:30 గంటలకు ఘట్‌కేసర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, 11:00 గంటలకు జవహర్‌నగర్ రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో చెక్కులను పంపిణీ చేయనున్నారు.

రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్‌పై పట్టు సాధించాలి

అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన సదస్సులో పాల్గొన్న డాక్టర్ సుదర్శన్, అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 18 : రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్‌పై విద్యార్థులు పట్టు సాధించాలని రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ సెక్షన్ చైర్మన్ డాక్టర్ జే సుదర్శన్ తెలిపారు. మండలంలోని వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ, నానోటెక్నాలజీపై సోమవారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఐఈఈఈ యొక్క మొట్టమొదటి విద్యార్థి చాప్టర్ అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో ఆర్‌ఏఎస్ అండ్ ఎన్‌టీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు స్వాతి, ప్రజ్వల్, చరణ్,డీన్‌లు శ్రీనివాస్, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ సెట్‌లో హరితహారం

గుండ్లపోచంపపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. -మేడ్చల్, డిసెంబరు 18

పని కోసం వెళ్లిన కూలీ అదృశ్యం

అదృశ్యమైన మానప్ప (ఫైల్)

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 18 : ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో పని కోసం ఇంటి నుంచి వెళ్లిన ఓ కూలీ అదృశ్యమయ్యాడు. ఘట్‌కేసర్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. మహబూబ్‌నగర్ జిల్లా మద్దూర్ నుంచి బుడగజంగం మానప్ప(43) భార్యాపిల్లలతో కలిసి ఈనెల 10న ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మైసమ్మగుట్ట కాలనీకి వచ్చాడు. మరుసటి రోజు పనికి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లిన ఆయన మళ్లీ తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెతినప్పటికీ ఫలితంలేకపోవటంతో ఆయన కూతురు కృష్ణవేణి సోమవారం పోలీసులను ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీరామకోటి స్థూపం 30వ వార్షికోత్సవం

శామీర్‌పేట,డిసెంబర్ 18: తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం కోటి స్థూపం 30వ వార్షికోత్సవం సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పన్నాల సుధాకర్‌రెడ్డి, పూజారి శ్రీతారామాచార్యులు, ధర్మకర్తలు సత్యప్రభు, రాణి, సరిత, ఆనందరావు దంపతులు, మాజీ ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, హరి, యాదగిరి, లక్ష్మయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.